విశాలాంధ్ర గుంటూరు జిల్లా

నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : ఉండవల్లి అంబేద్కర్ నగర్‌లో వరి మాగాడిని చిన్న డొంకలో అరిటి, కోతిమేర, ఉల్లి పంటలను టీడీపీ నాయకులతో కలిసి టీడీపీ తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట చేతికి వచ్చేసిందని ఆనందపడుతున్న రైతులకు మిచౌంగ్ తుఫాన్ కారణంగా తాడేపల్లిలో కొన్ని ప్రాంతాలలో వరి పంట పూర్తిగా దెబ్బతిందన్నారు. ప్రతి రైతు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం ఈ-క్రాప్‌తో సంబంధం లేకుండా నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలని అన్నారు. నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ.30 వేల తక్షణ సహాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తాడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, తాడేపల్లి మండల తెలుగు రైతు అధ్యక్షులు దాసరి కృష్ణ, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దొప్పలపూడి జ్యోతిబసు, గాదె శ్రీనివాసరావు, రాయపూడి కిరణ్, గాదె వినయ్, గాదె బసివిరెడ్డి, లాం నరేష్, ఢీకొల్లు చైతన్య, వంగా నరేంద్ర, టి.ఉదయ్ కుమార్, సనక బుజ్జి, బొబ్బ రవితేజ, కామా ఆదాం తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పరిహారం ఇవ్వాలి

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : మండల పరిధిలోని నిమ్మగడ్డవారిపాలెం కొత్త మల్లాయపాలెం, ప్రత్తిపాడు గ్రామాలలో గుంటూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, కౌలు రైతు జిల్లా అధ్యక్షులు విఠల్ రెడ్డి, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎం.అమరేశ్వర రావు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎస్.వీరాంజనేయులు ఆయా గ్రామాలలో పర్యటించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పొలాలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పూర్తి నష్టపరిహారం ఇవ్వాలని, తడిచిన ధాన్యం, పత్తిని మార్కెట్ ధర ప్రకారం కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

లోకేష్ సహకారంతో పెళ్లి కానుక అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని డోలాస్ నగర్ 9వ వార్డులో నూతన వధూవరులను ఆశీర్వదించి నారా లోకేష్ పంపిన పెళ్ళికానుకను తాడేపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి దారా దాసు, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి జుంజు మరియదాసు, గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి బెజ్జం రామకృష్ణ, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పీటర్ పాల్, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు జి.నాగేశ్వరరావు, వార్డు అధ్యక్షులు ఉప్పు వెంకటేశ్వరావు, మాగంటి రమేష్, శ్రీనివాస్ మాస్టర్, కొమర బచ్చయ్య, దర్శి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-తాడేపల్లి : వడ్డేశ్వరం గ్రామంలో వలపర్ల మరియదాసు కుమారుడు వివాహ సందర్భంగా నూతన వధూవరులు జయరాజు-ప్రణీతలకు నారా లోకేష్ పంపిన పెళ్లికానుక, మంగళసూత్రంను వడ్డేశ్వరం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈపూరి బాబు, సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన్ రావు, జోరుగ దాసు, వడ్డేశ్వరం అబ్రహం, షేక్ నాగూర్ వలి, పాకనాటి మధు, పటాన్ అజీజ్ ఖాన్, వంగూరి భీముడు, పుసులూరి సుగుణాకర్, సరిగల ప్రభాకర్, పురకాయ ఏరియా, కొడవటి సురేష్, మునిపల్లి జోసఫ్, వడ్డేశ్వరం పండు, గుడిసె శివయ్య, ముడేశ్వరం కోటేశ్వరరావు, నూతక్కి వివేక్ బాబు తదితరులు అందజేశారు.

విశాలాంధ్ర-మంగళగిరి : పెదవడ్లపూడి గ్రామంలో దగాని మరియదాసు(లేటు) కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులు ప్రసన్న-రాకేష్‌లకు నారా లోకేష్ పంపిన పెళ్ళికానుక మంగళసూత్రంను రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ జవ్వాది కిరణ్ చంద్, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి గుడిమెట్ల మరియదాసు, మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు జాలాది సందీప్, మండల ముస్లిం మైనారిటీ కార్యనిర్వహణ కార్యదర్శి బాజివలి, కట్టా దుర్గారావు, గుడిమెట్ల ఎల్లయ్య తదితరులు ఉన్నారు. నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఎస్సీ వరుణి కుటుంబానికి మంగళసూత్రం పథకం క్రింద మంగళసూత్రం అందజేయడం జరిగింది.

మంచి నీటిని సక్రమంగా సరఫరా చేయాలి

విశాలాంధ్ర-మంగళగిరి : గత నాలుగు రోజులుగా మంగళగిరి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో తాగునీరు సరఫరా లేక పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే తాగునీరును సరఫరా చేయాలని సీపీఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎస్ చేంగాయ్యా అన్నారు. గురువారం మంగళగిరి సీపీఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. పట్టణ ప్రజలు తాగునీరు సరఫరా లేక కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అధికారులను అడుగుతుంటే సరైన సమాధానం చెప్పడం లేదని విమర్శించారు. ఎమ్మెల్యే కలగజేసుకొని తాగునీటి సరఫరా ఉన్న సమస్యను వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం సీనియర్ నాయకులు జేవీ రాఘవులు, పి.బాలకృష్ణ, సీపీఎం పట్టణ కార్యదర్శి వై.కమలాకర్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వీవీ జవహర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

రోహిణి మహేష్‌కు ఆహ్వానం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పట్టణానికి చెందిన ఆధ్యాత్మిక రచయిత, శ్రీహంపీ విరూపాక్ష విద్యారణ్య మహా సంస్థానమ్ మెంబర్ అయిన రోహిణి మహేష్‌కు ఈ నెల 16, 17 తేదీలలో తాడేపల్లి గూడెంలో 30 గంటల పాటు జరిగే ప్రపంచ రికార్డు కార్యక్రమానికి హాజరవ్వాలని శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ కొల్లిరమావతి నుంచి ఆహ్వానాన్ని అందుకున్నారు. గతంలో ఈయన వివిధ సాహితీ, సాంస్కృతిక సంస్థల నుంచి బిరుదులు, అవార్డులు, సన్మానాలు, సత్కారాలు అందుకున్నారు.

నాణ్యత మందులకు కేరాఫ్ 7 హిల్స్ ఫార్మసీ

విశాలాంధ్ర-గుంటూరు : ప్రజాసేవే లక్ష్యంగా ఏడు సంవత్సరాలుగా అతి ఎక్కువ డిస్కౌంట్, అతి తక్కువ ధరకే మందులు అందిస్తున్న ఏకైక ఫార్మసీ 7 హిల్స్ ఫార్మసీ అని ఆ సంస్థ అధినేత దేగల ప్రభాకర్ అన్నారు. 7 హిల్స్ ఫార్మసీ స్థాపించి 7 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా 7 హిల్స్ ఫార్మసీ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దేగల ప్రభాకర్ మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయాలనే ముఖ్య లక్ష్యంతో 7 హిల్స్ ఫార్మసీని స్థాపించామన్నారు. కరోనా సమయంలో సుమారు రూ.40 లక్షల విలువ గల శానిటైజర్లు, మాస్క్‌లను అన్ని మున్సిపల్, వైద్య ఆరోగ్య, పోలీస్, ఆర్టీసీ తదితర శాఖలకు అందించామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో మొత్తం 16 బ్రాంచ్‌లను ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు నాణ్యమైన మందులు అందిస్తూ, అన్ని మందులు దొరికే విధంగా అన్ని ఏర్పాటు చేశామన్నారు. గుంటూరు నగరంతో పాటు గ్రామీణ ప్రాంతాలలో కూడా 7 హిల్స్ ఫార్మసీని ఆదరిస్తున్న కస్టమర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న కాలంలో ప్రజలకు మరిన్ని సేవలు అందించే విధంగా తగిన ప్రణాళికలు రూపొందిస్తామని అన్నారు.

నష్టపోయిన రైతుకు రుణమాఫీ చేయాలి

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : పెదనందిపాడు ప్రాంతంలో వరగాని, అన్నపర్రు గ్రామాలలో బీజేపీ నియోజకవర్గ కో కన్వీనర్ దర్శనపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వర్షాలకి నష్టపోయిన రైతులను పరామర్శించారు. మిర్చి, పొగాకు పంటలను పరిశీలించి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రుణమాఫీ చేయాలని, అదేవిధంగా కౌలు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

మహిళ శక్తి ఆటో పథకం లబ్ధిదారులు ఆర్థికాభివృద్ధి చెందాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: మహిళ శక్తి ఆటో పథకం క్రింద మొదటి విడతగా 8 మంది ఎస్సీ/ఎస్టీ మహిళలకు రూ.24,89,158ల విలువ గల ఆటో రిక్షాలను గురువారం కలక్టరేట్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజకుమారితో కలసి జెండా ఊపి ప్రారంభించారు. లబ్ధిదారులకు ఆటో రిక్షాల తాళాలు అందించి, ప్రభుత్వం అందించిన ఈ అవకాశాన్ని సక్రమంగా ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలుపుతూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మీడియా వారితో మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, డీఆర్డీఏ - వైఎస్.ఆర్.కే.పి ద్వారా ఉన్నతి-మహిళ శక్తి పథకం ద్వారా ఎస్సీ/ఎస్టీ స్వయం సహాయక సంఘ సభ్యులకు ఆటోలను అందిస్తున్నదన్నారు. లబ్ధిదారు కోరుకున్న ఆటో మోడల్ ఖరీదులో పది శాతం వాటా చెల్లించాల్సి వుంటుందన్నారు. మిగిలిన 90 శాతం బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తారని తెలిపారు. రుణాలపై ప్రభుత్వమే వడ్డీ చెల్లిస్తుందన్నారు. లబ్ధిదారు ఋణాన్ని 48 నెలవారీ వాయిదాలలో వడ్డీ లేకుండా చెల్లిస్తారన్నారు. కార్యక్రమంలో డ్వామా, డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్లు వెంకట శివరామి రెడ్డి, హరిహరనాథ్, స్వయం సహాయక సంఘ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పతాక దినోత్సవం సందర్భంగా కలెక్టర్ విరాళం

సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఉదయం కలక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి విరాళాన్ని హుండీలో వేశారు. సాయుధ దళాలలోని సైనికులకు, మాజీ సైనికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ రక్షణలో అశువులు బాసిన వీరజవానులు, వారిపై ఆధారపడిన వారి సంక్షేమం కోసం, మాజీ సైనికులు, మాజీ సైనికుల వితంతువుల సంక్షేమం కొరకు డిసెంబర్ 7న జరుపుకొను పతాక దినోత్సవానికి మన సహాయం అందించుదాము అన్నారు. జిల్లా ప్రజలను, వ్యాపారస్తులను, పారిశ్రామిక వేత్తలను, విరివిగా విరాళాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమాధికారిణి గుణశీల, డ్వామా పీడీ వెంకట శివ రామి రెడ్డి, వెల్ఫేర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సత్యాగ్రహ దీక్ష జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-మంగళగిరి : అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8వ తేదీన శుక్రవారం మంగళగిరి నగరంలోని గౌతమ బుద్ధ రోడ్డు వెంబడి అంబేద్కర్ విగ్రహం వద్ద అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్షలు జరగనున్నాయి. ఈ దీక్షలను జయప్రదం చేయాలని కోరుతూ నగరంలోని గాలిగోపురం వద్ద యన మదలవారివీధిలో, ద్వారకా నగర్, గండాలయ పేట, పాత మంగళగిరి, వరహాల పేట తదితర ప్రాంతాలలో కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం అగ్రిగోల్డ్ కస్టమర్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నియోజక వర్గ గౌరవ అధ్యక్షులు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ అగ్రిగోల్డ్ సంస్థలో ఎంతో నమ్మకంతో అనేకమంది పేద, మధ్యతరగతి వర్గాలవారు డిపాజిట్లు పెట్టి మునిగిపోయారని విమర్శించారు. పిల్లల చదువులకు ఉపయోగపడతాయని ఆశతో కొందరు ఇంట్లో ఆడబిడ్డ పెళ్లికి సహాయ పడతాయని, మరికొందరు అనారోగ్య పరిస్థితుల్లో ఆదుకుంటాయని, ఇంకొందరు అదనపు వడ్డీ వస్తుందని లక్షలాది మంది మహిళలు డిపాజిట్లు పెట్టారని అన్నారు. ఆ తరువాత కటిక మోసానికి పాల్పడ్డారని ఆవేదన చెందారు. ఈ నేపథ్యంలో డిపాజిటర్లు ఏజెంట్ల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు డిపాజిట్ సొమ్మును సత్వరమే ఇప్పించేందుకు సత్యాగ్రహ దీక్షలను చేపట్టినట్లు చెప్పారు. ఈ దీక్షలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ కస్టమర్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షులు చక్రధర్ బాబు, కార్యదర్శి పి.కృష్ణ, జాలాది జాన్ బాబు, గౌరీశంకర్, రజనీ బాల తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర-తాడికొండ : క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం లభిస్తుందని వైసీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో గురువారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం జరిగింది. స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యతోపాటు ఆటలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. క్రీడల వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఎలాంటి రోగాలు మనిషికి దరిచేరవన్నారు. రాష్ట్రంలో క్రీడలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని కొనియాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు జరగని సంక్షేమ పథకాలు ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగుతున్నాయని తెలిపారు. వాయుగుండం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా పంట దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు. రైతులు అధైర్యపడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. క్రీడా మైదానాల అభివృద్ధికి వైసీపీ నాయకులు బెజ్జం సాయి ప్రసాద్ రూ.10 వేలు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చెమట పూర్ణచంద్రరావు మరో రూ.10 వేలు విరాళంగా ప్రకటించారు. ఎంపీడీవో అత్తోట దీప్తి, ఈవోఆర్డీ వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ షేక్ నగీన పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలే సీఎం లక్ష్యం: ఎంపీపీ

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడమే ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంపిపి షేక్ షహెలా నర్గీస్ అన్నారు. నుదురుపాడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో గురువారం హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా ఉన్న ఎంపిపి ప్రతి రోజు పిహెచ్‌సి నందు రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. హాస్పిటల్ అభివృద్ధికి సంబంధించి స్టేషనరీ వివిధ పరికరాల కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకొని సంతృప్తిని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం ప్రత్యేకంగా కల్పించిన మానసిక, కీళ్ళు, ఎముకలు, దంత వైద్య సేవలైన కార్పోరేట్ వైద్య సేవల సదుపాయాలను ఎప్పటికప్పుడు ప్రజలకు సమాచారం అందించేవిధంగా చూడాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో హాస్పిటల్ కో-చైర్మన్ డా. ఫరీనాభేగం, కమిటీ సభ్యులు తహశీల్దార్ డి.పద్మనాభుడు, ఎంపిడివో జాకోబ్ విలియమ్స్, సర్పంచ్ నాగమల్లేశ్వరి, ఎంపిటిసి సీతారామిరెడ్డి సమావేశంలో పాల్గొన్నారు.

టిడ్కో గృహాల్లో విద్యుత్ లేక ఇబ్బందులు

విశాలాంధ్ర-పొన్నూరు : టిడ్కో ఇళ్లలో గత మూడు రోజులుగా విద్యుత్ సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే విద్యుత్‌ను పునరుద్ధరించాలని సీపీఐ ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ధర్నాకు బాంబే టైలర్ షేక్ బాబు అధ్యక్షత వహించాగా ప్రజా నాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామా రావు మాట్లాడుతూ ఎంతో కష్టపడి, రోజువారి పనులు చేసుకుంటూ జీవనం గడుపుతున్న శ్రామికులు రాత్రికి ఇంటికి వచ్చేసరికి కరెంటు లేక పిల్లాపాపలు, వృద్ధులతో చాలా ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి క్రిష్ణ కుమారి, సంధ్య, లక్ష్మీ తిరుపతమ్మ, లక్ష్మీ మైమూన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

హజ్ యాత్రకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-దుగ్గిరాల : గుంటూరు జిల్లాలో అత్యంత పవిత్రమైన హజ్ యాత్రకు వెళ్లాలనుకునేవారు ఈ నెల 20లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని తెలిపారు. గురువారం మండల కేంద్రం దుగ్గిరాలలోని ముర్తుజానగర్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలు తెలియజేశారు. పవిత్ర హజ్ యాత్ర చేయాలనుకునే వారిపై భారత హజ్ కమిటీ తన కార్యకలాపాలను ప్రకటించిందన్నారు. హజ్ యాత్రకు వెళ్లేవారు దరఖాస్తులను హెచ్‌టిటిపిఎస్://హజ్‌కమిటీ.జీఓవీ.ఇన్ హజ్ కమిటీ వెబ్‌సైట్ ద్వారా పంపాలన్నారు. యాత్రికుల పాస్‌పోర్ట్ వ్యాలిడిటీ 2025 జనవరి 31 వరకు ఉన్న యాత్రికులు మాత్రమే అర్హులని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి యాత్రికులకు ప్రత్యేకంగా ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది రాష్ట్రం నుంచి 1813 మంది హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేశారని తెలిపారు. రాష్ట్రం నుంచి హజ్ యాత్రకు వెళ్లిన యాత్రికులకు ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో రూ.14.51 కోట్ల ఆర్థిక సహకారాన్ని అందించారన్నారు. ముస్లింలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. హజ్ యాత్ర 2024కు రాష్ట్రం నుంచి 2930 మందికి అనుమతి లభించిందని తెలిపారు.

పారిశుధ్య పనులు చేపట్టాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నగరంలో మిచౌంగ్ తుఫాన్ అనంతరం అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రణాళికాబద్ధంగా ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. గురువారం తుఫాన్ అనంతరం నగరంలో ప్రత్యేక పారిశుధ్య పనుల నిర్వహణ పై డిప్యూటీ కమిషనర్, ఎంహెచ్‌ఓ, శానిటరీ సూపర్వైజర్లతో సమీక్షా సమావేశం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ తుఫాన్ వలన వర్షం నీరు నిల్చిన ప్రాంతాల్లో బెయిల్ అవుట్ చేశాక ప్రజారోగ్య సిబ్బంది తప్పనిసరిగా ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. డివిజన్‌లో సమస్యలు లేకుండా ఇన్స్పెక్టర్లు భాధ్య త తీసు కోవాలని ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్ రవీంద్ర, ఎంహెచ్‌ఓ (ఎఫ్ఏసి) మధు సూదన్, ఎస్.ఎస్.లు ఆనందకుమార్, ఆయుబ్ ఖాన్, సోమ శేఖర్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం సిగ్గుమాలిన చర్య

విశాలాంధ్ర-గుంటూరు : ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం చేయడం సిగ్గుమాలిన చర్య అని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ ఒక ప్రకటనలో మండిపడ్డారు. బాపట్ల జిల్లా భర్తీపుడిలో కొందరు దుండగులు ఎన్టీఆర్ విగ్రహాన్ని పగలగొట్టి ఆ మహనీయులను అగౌరపరిచారని అన్నారు. మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేయడం వైసీపీ నేతల అహంకారానికి నిదర్శనమని అన్నారు. వాళ్ళు ధ్వంసం చేసింది విగ్రహాన్ని కాదని తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీకను అని అన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్టీఆర్‌ను అడుగడుగునా అవమానిస్తున్నారని మండిపడ్డారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించారని, విగ్రహాలపై దాడులు చేస్తున్నారని అన్నారు. పేర్లు మార్చగలరు, విగ్రహాలు పగులగొట్టగలరేమో కానీ ప్రజల గుండెల్లో నుంచి ఎన్టీఆర్‌ను తొలగించలేరని స్పష్టం చేశారు. దుండగులపై పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో టొయోటా కిర్లోస్కర్ మోటర్ కస్టమర్ మద్దతు చర్యలు

గుంటూరు : తమ కస్టమర్ సెంట్రిక్ విధానానికి అనుగుణంగా, టొయోటా కిర్లోస్కర్ మోటర్, చెన్నై, ఆంధ్రప్రదేశ్‌లోని తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో (నెల్లూరు, తిరుపతి, ఒంగోలు, విజయవాడ, రాజమండ్రి , కాకినాడ, గుంటూరు) ప్రభావితమైన వినియోగదారుల కోసం ప్రత్యేక సహాయక చర్యలను ప్రారంభించింది. టీకేఎం దాని డీలర్ భాగస్వాములతో కలిసి ప్రత్యేక అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్‌లను ఏర్పాటు చేసింది మరియు అవసరమైన కస్టమర్‌లకు తక్షణ సహాయం అందించడానికి ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసింది. అదనంగా, టొయోటా సుషో ఇన్సూరెన్స్ బ్రోకర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వరద పరిస్థితులలో తమ వాహన నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మార్గదర్శకాలకు సంబంధించి వినియోగదారులకు అవసరమైన సమాచారాన్ని తెలియజేయడంలో చురుకుగా పాల్గొంటోంది.

ఇంట్రా వి70 పికప్, ఇంట్రా వి20 గోల్డ్ పికప్, ఏస్ హెచ్‌టి ప్లస్ లను ఆవిష్కరించిన టాటా మోటార్స్

గుంటూరు: భారతదేశపు అతిపెద్ద వాణిజ్య వాహన తయారీ సంస్థ అయిన టాటా మోటార్స్, సరికొత్త ఇంట్రా వి70, ఇంట్రా వి20 గోల్డ్, ఏఎస్ హెచ్‌టి ప్లస్ లను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ కొత్త వాహనాలు పట్టణ, గ్రామీణ భారతదేశంలో అధిక లాభాలు, ఉత్పాదకతను అందిస్తాయి. టాటా మోటార్స్ తన ప్రసిద్ధ ఇంట్రా వి50, ఏస్ డీజిల్ వాహనాల మెరుగైన వెర్షన్‌లను కూడా ఆవిష్కరించింది. ఈ కొత్త ఆవిష్కరణలతో, టాటా మోటార్స్ విస్తృత శ్రేణి చిన్న వాణిజ్య వాహనాలు, పికప్‌లను అందిస్తోంది. ఈ వాహనాల బుకింగ్‌లు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని టాటా మోటార్స్ సీవీ డీలర్‌షిప్‌లలో మొదలయ్యాయి.

ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలంటే..

విశాలాంధ్ర, తెనాలి : పెదరావూరు గ్రామపంచాయితీ కార్యాలయంలో ఆంధ్రకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రం పరిపాలనా విభాగంలో ముందడుగు వేస్తుందని అనేక ప్రజా ప్రయోజన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని చెప్పారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయములను కల్పించారని, విద్యా విషయంలో విద్యార్థులకు ఆర్థిక హార్థిక సహాయ సహకారాలు అందించారని తెలిపారు. పేద ప్రజలకు అన్ని వేళలా వారికి కావలసిన సదుపాయాలను సమకూర్చారని ప్రజలందరూ వైఎస్సార్ సిపినే మరల రావాలని కోరుకుంటున్నారని అన్నారు. ప్రజలు పరిపాలనా విధానాన్ని గ్రహించి మరల జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రిగా చేసే ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

12 నుంచి అంగన్‌వాడీల నిరవధిక సమ్మె

విశాలాంధ్ర-గుంటూరు : అంగన్‌వాడీలకు వేతనాల పెంపు, గ్రాట్యూటీ, పెన్షన్ అమలు, ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఈ నెల 8 నుంచి నిర్వహించే నిరవధిక సమ్మె 12వ తేదికి వాయిదా వేసినట్లు ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్(ఏఐటీయూసీ), ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ), ఏపీ ప్రగతిశీల అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) నాయకులు తెలిపారు. ఈ మేరకు మూడు యూనియన్ల నేతలు గుంటూరులోని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కమిషనర్‌ను గురువారం కలిసి సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలని, తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు గ్రాట్యూటీని రాష్ట్రంలో అమలు చేయాలని, రాష్ట్రంలో ఉన్నటువంటి మినీ సెంటర్లన్నింటిని మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్‌ను రూ.5 లక్షలు పెంచాలని, ఆఖరి వేతనంలో 50 శాతం పెన్షన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్లలో నిబంధనలు రూపొందించాలని, రాజకీయ జోక్యం అరికట్టాలని, ప్రమోషన్ వయస్సు 50 సంవత్సరాలకు పెంచాలని,

కమిషనర్‌కు అంగన్‌వాడీ యూనియన్ల సమ్మె నోటీసు

సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, రూ.10 లక్షల భీమా అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులు మాదిరి రిటైర్‌మెంట్ వయస్సును 62 సంవత్సరాలకు పెంచాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం ఇవ్వాలని, వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని తదితర డిమాండ్లపై సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కమిషనర్‌ను కలిసిన వారిలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ(సీఐటీయూ), ఉపాధ్యక్షురాలు ఎంసీహెచ్ సుప్రజ(సీఐయూటీ), జె.హెల్డా ఫ్లారెన్స్(ఏఐటీయూసీ), వీఆర్ జ్యోతి(ఐఎఫ్‌టీయూ) తదితరులు పాల్గొన్నారు.

కుల గణనపై మాట్లాడని ప్రతిపక్ష పార్టీలు

విశాలాంధ్ర-మంగళగిరి : పార్లమెంట్ లోపల కుల గణనపై ప్రతిపక్ష పార్టీలు మాట్లాడడం లేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర రావు విమర్శించారు. గురువారం మంగళగిరి పట్టణంలో గల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అసమానతలు తొలగి సామాజిక న్యాయం జరగాలంటే ఓబీసీ కుల గణన తప్పనిసరిగా చేయాలన్నారు. కుల గణన చేపట్టడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో బీజేపీ విజయం సాధించినప్పటికీ ప్రధాని మోదీ కుల గణనపై మాట్లాడడం లేదని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు కుమ్మరి క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఈ పార్లమెంట్ సమావేశాలైన కుల గణన చేపట్టాలని, లేనిచో 2024లో జరిగే సార్వత్రిక ఎన్ని కల్లో తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.నాగమల్లేశ్వర మాట్లాడుతూ బీజేపీ ప్రభు త్వం, రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం బీసీ ఓట్లు దండుకొని రాజకీయ పబ్బం గడుపుకోవడానికి చూస్తున్నాయని విమర్శించారు. ఈ సమావేశంలో సాంస్కృ తిక కార్యదర్శి ముప్పన వెంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు పారే పల్లి మహేష్, మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు ఉడతా శ్రీనివాసరావు, యువజన అధ్యక్షులు ఆలా శివాజీ, పట్టణ అధ్యక్షులు మంద్రు సత్యనారా యణ, మహిళ నాయకులు గొడ్డెలగల జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలను అరికట్టాలి

విశాలాంధ్ర-గుంటూరు : తూర్పు నియోజకవర్గంలో విచ్చలవిడిగా దొరుకుతున్న గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారిన యువకులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుండటంతో వాటిని అరికట్టాలని కోరుతూ గుంటూరు తూర్పు టీడీపీ ఇన్‌చార్జ్ మొహమ్మద్ నసీర్ జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో అనేక శివారు ప్రాంతాల్లో గత సంవత్సరకాలం నుంచి పెద్దఎత్తున మత్తు పదార్థాలకు బానిసలుగా మారిన పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. వారిని అడ్డుకొని నివారించాలని చూసిన వారిపై భౌతిక దాడులకు దిగుతున్నారని, మొన్న రాత్రి ఇంట్లో నిద్రపోతున్న కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసే విధంగా గ్యాస్ లీక్ చేసి గందరగోళం సృష్టించడం, ఒంటరిగా వెళ్తున్న మహిళపై భౌతికంగా దాడి చేయడం, ఇద్దరు యువకులు కొట్టుకోగా వారిలో ఒకరు మరణించిన పరిస్థితి ఇలా అనేక ప్రాంతాల్లో విచ్చలవిడిగా మత్తు పదార్థాలకు బానిసలైన వారు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఇప్పటికైనా పోలీసులు నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్పీని కలిసిన వారిలో టీడీపీ నాయకులు యల్లవుల అశోక్, రియాజ్, మహంకాళి నరసింహరావు, బ్రహ్మసాని శీను, మహమ్మదా తదితరులు పాల్గొన్నారు.

'ఆసియా స్ట్రోక్ అడ్వైజరీ ప్యానల్' సభ్యురాలిగా డా॥విజయ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : హాంకాంగ్ రీగల్ రివర్‌సైడ్ హోటల్‌లో నవంబర్ 30న జరిగిన ఆసియా స్ట్రోక్ అడ్వైజరీ ప్యానల్ 51వ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్, గుంటూరు సీనియర్ న్యూరాలజిస్ట్, ఏపీ న్యూరో సైంటిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ విజయ ఆసియా స్ట్రోక్ అడ్వైజరీ ప్యానెల్ సభ్యురాలుగా ఆ ప్యానల్ చైర్మన్ ప్రొఫెసర్ త్సాంగ్ చాయ్‌లీతో ఎంపికయ్యారు. పక్షవాత నిర్ధారణ, చికిత్స, నివారణలో ఉత్తమ పద్ధతులను పంచుకోవడానికి.. పక్షవాతంపై అవగాహన పెంచడానికి ఈ ప్యానల్ 1996లో స్థాపించారు. ఆసియాలో పక్షవాత భారాన్ని తగ్గించేందుకు ఆ ప్యానల్ పని చేస్తోంది. ప్రతి దేశం నుంచి ఇద్దరు క్రియాశీల సభ్యులు ఆసియా స్ట్రోక్ అడ్వైజరీ ప్యానల్ మెంబర్‌గా ఎంపిక చేస్తారు. భారతదేశం నుంచి పక్షవాతకీ ఒపీనియన్ లీడర్‌గా డాక్టర్ విజయ ఆహ్వానించబడ్డారు. డిశంబర్ 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు జరిగిన ఆసియా పసిఫిక్ స్ట్రోక్ కాన్ఫరెన్స్‌కు కూడా హాజరయ్యారు. హాంకాంగ్, సింగపూర్, తైవాన్, ఇండోనేషియా, థాయ్‌లాండ్, భూటాన్, చైనా, మయన్మార్, శ్రీలంక నుంచి వచ్చిన స్ట్రోక్ లీడర్లతో డాక్టర్ విజయ చర్చించారు. ఆసియా స్ట్రోక్ అడ్వైజరీ ప్యానల్ సభ్యురాలుగా డాక్టర్ విజయ ఎంపిక కాబడటంతో గుంటూరు పట్టనంలోని పలువురు వైద్యులు హర్షం వ్యక్తంచేశారు.

అంబేద్కర్‌కు సీపీఐ నాయకుల నివాళి

విశాలాంధ్ర-గుంటూరు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చాకలి గుంటలోని అంబేద్కర్ విగ్రహానికి బుధవారం రాత్రి సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి ఆధ్వర్యంలో సీపీఐ శ్రేణులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు రావుల అంజిబాబు, చిన్నపోతుల విజయ్ కుమార్, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు చిన్నపోతుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

BAPATLA ENGINEERING COLLEGE
BAPATLA-522102, BAPATLA DISTRICT, A.P.

ICET-2023 SPOT ADMISSIONS

ICET Spot Admissions will be held on 09.12.2023. Eligible candidates who have not taken admission so far in any institution can approach the Principal with all original certificates, photos and prescribed fee. The spot admissions will be made as per the guidelines of the Convener.

ADMISSION NOTIFICATION FOR CATEGORY 'B' SEATS IN MCA COURSE FOR THE ACADEMIC YEAR 2023-2024

Applications are invited from the candidates for admission into **1st year MCA** course under category 'B'.

College Name	Branch	Approved Intake	Category 'B' seats
Bapatla Engineering College	Master of Computer Applications (MCA)	60	18

Registration fee is Rs.1,600/- cash or Demand Draft in favor of Principal, Bapatla Engineering College, Bapatla. Applications can be obtained from college office or download from college **website www.becbapatla.ac.in.** Last date for submission of filled applications is **09.12.2023 by 1.00 P.M.**

BAPATLA, Date : 07-12-2023 Sd/- SECRETARY, BAPATLA EDUCATION SOCIETY.

KALLAM HARANADHAREDDY INSTITUTE OF TECHNOLOGY (AUTONOMOUS)
KHIT
Approved by AICTE, New Delhi. Accredited by NAAC with 'A' Grade.
NH-16, Chowdavaram,GUNTUR-522019, A.P. India. Mobile:9491073337

ADMISSION NOTIFICATION
Category 'B' seats in MBA & MCA courses for the Academic year -2023-24

Applications are invited from the eligible candidates for admission in Category B seats in MBA & MCA courses as per the following.

Branch	Approved Intake	'B' Category Seats
Master of Business Administration (MBA)	60	18
Computer Applications (MCA)	180	54

Registration fee is Rs. 1600/- non-refundable, in case of DD in favor of KHIT, Guntur or cash. College type – Co-Ed. Admission forms can be obtained from college office / download from our college **website www.khitguntur.ac.in.** Last date for submission of filled in applications – **09-12-2023.**

SPOT ADMISSIONS – MBA & MCA COURSES

Spot admissions in to MBA & MCA Courses will be held on 09-12-2023 at 10.00 AM. Interested and eligible candidates, who have not taken admission anywhere so far, can attend spot admissions with all original certificates, 6 passport colour photos in the college office.
Admission process is as per guidelines issued by APSCHE and admissions are subject to ratification by the same. PRESIDENT

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

గ్రామ సచివాలయాలు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-దుర్గి : మండల కేంద్రమైన దుర్గి-1, దుర్గి-2, అడిగొప్పల-1, అడిగొప్పల-2 గ్రామ సచివాలయాలను గురువారం డీఎల్‌డీవో గబ్రూనాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆయన ఆడుదాం ఆంధ్ర రిజిస్ట్రేషన్లు గురించి అడిగి తెలుసుకున్నారు. క్రీడోత్సవాలకు సంబంధించి ప్లేయర్స్, ఆడియన్స్ పేరు నమోదు వేగవంతం చేయాలని అన్నారు. సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఈవోపీఆర్డి జీఎల్ఎన్ గుప్తా ఉన్నారు.

మున్సిపల్ హైస్కూల్‌లో అవగాహన సదస్సు

విశాలాంధ్ర-నరసరావుపేట : ఆంధ్రప్రదేశ్ కంచిమర్రు రైట్ ప్రొటెక్షన్ ఫామ్ రాష్ట్ర అధ్యక్షులు తిరుపాల్, జాయింట్ సెక్రెటరీ ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు నరసరావుపేట శ్రీ శ్రీ పట్టణ మహిళా సమైక్యలో, అలాగే ప్రకాష్ నగర్‌లోని శ్రీ తిలక్ మునిసిపల్ హైస్కూల్‌లో అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. మహిళలకి దిశ చట్టం గురించి, కన్స్యూమర్ ఫోరమ్ గురించి జింక్ ఫుడ్ గురించి వివరించారు. స్కూలులో బాలబాలికలకు కన్స్యూమర్ ఫోరం గురించి, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి, డ్రస్ కోడ్ గురించి ప్లాస్టిక్ నిషేధం, స్వచ్ఛభారత్ గురించి పిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా మహిళా ప్రెసిడెంట్ కృష్ణకుమారి, సెక్రెటరీ లాజరు, వన్ టౌన్ టీఎల్ఎఫ్ ప్రెసిడెంట్ డి.జ్యోతి, ఎస్ఎస్‌జీ గ్రూప్స్‌కు సంబంధించి సీఈవోలు, స్కూల్ హెడ్ మాస్టారు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-వినుకొండ: కార్తీకమాసాన్ని పురస్కరించుకొని స్థానిక ఏనుగుపాలెం రోడ్డులోని కాశీ నాయన ఆశ్రమంలో గురువారం నియోజకవర్గంలోని వైసిపి యువ నాయకులు దావులూరి వీరాంజనేయులు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు. ఎవరూ ఆకలిగా ఉండకూడదనే సదుద్దేశంతో సేవా కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వేముల బ్రహ్మం పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం దౌర్జన్యాలకు తార్కాణం

విశాలాంధ్ర-క్రోసూరు : నందమూరి తారక రామారావు విగ్రహాన్ని పగలగొట్టడం కొన్ని పార్టీల దౌర్జన్యాలకు తార్కాణంగా నిలుస్తుందని పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చిల్కా విజయపాల్ అన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ఢిల్లీ స్థాయిలో వినిపించిన ఎన్టీ రామారావు విగ్రహం పార్టీలకతీతంగా ఏర్పాటు చేశారన్నారు. రాబోయే ఎన్నికల దృష్టిలో ఉంచుకొని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ లబ్ధి పొందాలని చూస్తున్న వారికి ఎటువంటి ఉపయోగం ఉండదని, ఎన్నికల్లో వారికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో సీనియర్ ఎస్సీ సెల్ నాయకులు బుల్లా, కొబ్బరిబొండాల శీను, ఆదియ, ఇజ్రాయిల్, పందిటి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ఆశా వర్కర్ల ధర్నా

విశాలాంధ్ర-నరసరావుపేట : పల్నాడు జిల్లాలో ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ఆశా వర్కర్లు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.శాంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లకు అనేక హామీలు ఇచ్చిందని, హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి 1000 మందికి 1 ఒక ఆశాను నియమించాలని, 5జి ఫోన్ కల్పించాలని, టీఏ, లేబర్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ సెలవులు, మెడికల్ సెలవులు కల్పించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అందించాలని తదితర డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని డీఆర్వోకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమేర వెంకట్రావు, జిల్లా నాయకులు ఉప్పలపాటి రంగయ్య, ఎస్కే చిన్న జాను సైదా, విజయ రమాదేవి, ఏసమ్మ తదితరులు పాల్గొన్నారు.

రూ.3.4 కోట్ల విలువైన సిగరెట్లు స్వాధీనం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు సీజీఎస్టీ కమిషనరేట్ పరిధిలో అక్రమంగా రవాణా అవుతున్న రూ.3.4 కోట్ల విలువైన సిగరెట్లను నిఘా విభాగం అధికారులు సీజీఎస్టీ కమిషనర్ సాధు నరసింహారెడ్డి, జాయింట్ కమిషనర్ బి.లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు గురువారం స్వాధీనం చేసుకున్నారు. బాపట్ల జిల్లా సంతమగులూరు వద్ద ఒక వాహనాన్ని..మరో వాహనాన్ని నెల్లూరు టౌన్‌లోని ఎన్‌హెచ్-16 వద్ద అక్రమ రవాణ చేస్తుండగా స్వాధీనం చేసుకున్నారు. మొదటి వాహనంలో గోల్డ్‌స్టెప్ ఫిల్టర్, గోల్డ్ విమల్ ఫిల్టర్, ఫ్యారిస్ వంటి బ్రాండ్‌లకు చెందిన రూ.36 లక్షల విలువ గల సిగరెట్లు.. అలాగే నెల్లూరు వద్ద అదే బ్రాండ్‌లకు చెందిన రూ.33.3లక్షల సిగరెట్లు తరలిస్తున్నట్లు సామాచారం రావడంతో స్వాధీన పరుచుకున్నారు. స్వాధీనం చేసుకున్న సిగరెట్ ప్యాకెట్‌లలో తయారీదారుల వివరాలు..తయారీ తేదీ..గడువు తేదీతో అవసరమైన గుర్తులు లేనందున అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ రవాణను పూర్తి స్థాయిలో వెలికితీసేందుకు అధికారులు కట్టుబడి ఉన్నారు. స్మగ్లింగ్ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీజీఎస్టీ కమిషనర్ సాధు నరసింహారెడ్డి, జాయింట్ కమిషనర్ బి.లక్ష్మీనారాయణ నిఘా అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా గుంటూరు కమిషనరేట్ సీజీఎస్టీ అధికారులు గత మూడు నెలల్లో రూ.4.7 కోట్ల విలువైన సిగరెట్లు స్వాధీనం చేసుకున్నారు.

జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలి

విశాలాంధ్ర, తెనాలి : సంక్షేమ పథకాల ప్రధాత వైఎస్ జగన్మోహనరెడ్డి అని తెనాలి మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధికారమేష్ అన్నారు. గురువారం చినరావూరు డొంకరోడ్డు 12వ వార్డు సచివాలయ పరిధిలో ఏపికి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18.10కోట్ల వివిధ సంక్షేమ పథకాలను అందించారన్నారు. మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఎన్నికల హామీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి 100% నెరవేర్చారని చెప్పారు. సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు కరోనా సమయంలో ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ సంక్షేమపథకాలు అందజేశారని తెలిపారు. మళ్ళీ సిఎంగా జగన్, ఎమ్మెల్యేగా శివకుమార్‌లను గెలిపించాలని కోరారు. వైకాపా పట్టణ అధ్యక్షులు మద్దాలి శేషాచలం, కౌన్సిలర్ యశోద రమావత్, అప్పలరాజు, సచ్చివాలయసిబ్బంది పాల్గొన్నారు.

నేడు అగ్రిగోల్డ్ బాధితుల దీక్షలు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-వినుకొండ: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవా లని, వారు అగ్రిగోల్డ్ సంస్థకు కట్టిన డబ్బు తిరిగి ప్రభుత్వమే చెల్లించాలని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం శివయ్య భవన్లో జరిగిన అగ్రిగోల్డ్ బాధితుల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం అగ్రిగోల్డ్ వెల్ఫేర్ అసోసియే షన్ ఆధ్వర్యంలో వినుకొండలో శివయ్య స్తూపం సెంటర్లో ఉదయం 10 గంటలకు దీక్ష నిర్వహిస్తారన్నారు. అగ్రి గోల్డ్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తాను అధికారంలోకి వస్తే అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను ఆరు మాసాల్లో పూర్తిగా పరిష్కరిస్తానని వారు కట్టిన డబ్బు మొత్తం ప్రభుత్వమే చెల్లిస్తుందని అగ్రిగోల్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకుంటామని, చనిపోయిన అగ్రిగోల్డ్ బాధితుల కుటుంబాలకు పది లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లిస్తానని నమ్మించి గెలిచిన తర్వాత ఇంతవరకు వారి సమస్య పరిష్కారం చేయలేదని అన్నారు. రాష్ట్ర అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్

హాజరుకానున్న ముప్పాళ్ళ

వెల్ఫేర్ అసోసియేషన్, సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న దీక్షలలో భాగంగా వినుకొండ పట్టణంలో బాధితులతో ఉదయం 10నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు దీక్షలు నిర్వహిస్తారని అన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహిస్తామని అనంతరం చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. దీక్షలు ప్రారంభమయ్యే సమయానికి అగ్రిగోల్డ్ బాధితులందరూ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సీపీఐ నాయకులు ఉలవలపూడి రాము, మండల కార్యదర్శులు బూదాల సాగర్, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, ఎ.పవన్ కుమార్, కంద్రిక యోహాన్, సాంబయ్య, మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ బాధిత రైతులను ఆదుకోవాలి: జీవీ

విశాలాంధ్ర-ఈపూరు : మిచౌంగ్ తుఫాన్ వలన పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన ఈపూరు గ్రామంలో తుఫాన్ వలన దెబ్బతిన్న వరి, మిరప, మొక్కజొన్న, సెనగ, అరటి తదితర పంట పొలాలను ఆయన పరిశీలించి బాధిత రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ కారణంగా గత మూడు రోజులు పాటు కురిసిన అకాల వర్షం ప్రభావంతో రైతులు, కౌలు రైతులకు తీవ్ర నష్టం జరిగిందని, రైతులు పండించిన పంటలు చేతికి వచ్చిన సమయంలో తుఫాను వలన పంట పూర్తిగా దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారన్నారు. మిచౌంగ్ తుపాన్‌తో జిల్లా వ్యాప్తంగా సుమారు 50 వేల ఎకరాల్లో వివిధ రకాల పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయారని, మిరప పంటను గత మూడు నాలుగు నెలలుగా సాగు చేస్తూ ఎకరాకు లక్షల పైగా రైతులు పెట్టుబడులు పెట్టి పిందె దశలో ఉన్న మిరప పంట పూర్తిగా దెబ్బతిని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. చేతికంది వచ్చి కోత దశలో ఉన్న వరి పంట ఈదురు గాలులు వర్షానికి నేలకొరిగాయని కొన్ని ప్రాంతాల్లో కుప్పలు తడిసి ముద్దయి రైతులు నష్టపోయారని, అరటి, మొక్కజొన్న, సెనగ తదితర పంటలు తుఫాన్ కారణంగా పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. తడిసిన ధాన్యం రంగు మారి ధర పడిపోయి రైతుకు తీవ్రంగా నష్టం వచ్చిందన్నారు. తుఫాను బాధితులను ఆదుకోవడంలో వైసీపీ ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని విమర్శించారు. నాలుగున్నర ఏళ్ల పాలనలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కనీసం పంటను కాపాడుకునే తార్పాలి పట్టలు కూడా ఇవ్వని అసమర్థ ప్రభుత్వం అన్నారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన పంటలకు పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దెబ్బతిన్న వరి పంటకు ఎకరానికి రూ.30 వేలు, మిరప పంటకు ఎకరానికి లక్ష, మొక్కజొన్నకు రూ.25 వేలు, సెనగ పంటకు రూ.20 వేలు నష్టపరిహారం చెల్లించడంతోపాటు రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ సైదులు, రాపర్ల మురళి, మండల పార్టీ అధ్యక్షులు తిరుమలశెట్టి బాలయ్య, గన్నమనేని వెంకయ్య, అయినాల కోటేశ్వరరావు, గడిపూడి బుజ్జి, రామయ్య, బొల్లా సుబ్బారావు, ముద్దా నాగలక్ష్మి, కోటేశ్వరరావు, నరా కిషోర్, గోనుగుంట్ల శ్రీనివాసరావు, బచ్చనబోయిన యోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ సత్యాగ్రహ దీక్ష జయప్రదం చేయండి

విశాలాంధ్ర-అచ్చంపేట: అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్స్ హెల్పర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 9వ తేదీన నియోజవర్గ పరిధిలోని అమరావతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పెదకూరపాడు నియోజవర్గ అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్షలు నిర్వహిస్తున్నట్లు పెదకూరపాడు నియోజకవర్గ అగ్రిగోల్డ్ కస్టమర్స్ హెల్పర్స్ ఏజెంట్ అధ్యక్షులు మున గోటి శ్రీనివాసరావు తెలిపారు. మండల కేంద్రమైన అచ్చంపేటలో గురువారం కరపత్రాలను పంపిణీ చేసి ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కంపెనీ చేసిన మోసానికి అనేకమంది బాధి తులు బలవ్మరణలకు పాల్పడటం, వలసలు పోవటం, జీవనోపాధి కోల్పోయి రోడ్డును పడిన సమయంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ అసోసియేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, సిపిఐ అండదండలతో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అనేక పోరాటాల నిర్వహించామని శ్రీనివాసరావు గుర్తు చేశారు. జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు భైరవట్టు రామకృష్ణ మాట్లాడుతూ అసోసియేషన్ పోరాటాల ఫలితంగా బాధితుల బాండ్లు నమోదు చేయటం, మరణించిన బాధిత కుటుంబాలకి రూ.5 లక్షలు చొప్పున 142 మందికి ఎక్స్గ్రేషన్ ఇవ్వడం, రూ. 10 వేలు నుంచి రూ.20 వేలలోపు 10 లక్షల మందికి రూ.906 కోట్లు ఇప్పించామన్నారు. నేటి ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బాధితులకు ఇచ్చిన హామీలను విస్మరించి వారి పట్ల సవితి ప్రేమ చూపుతున్నా రన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ఏర్పాటులో అగ్రిగోల్డ్ కీలకంగా ఉండనున్న అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మధు, సంపంగి ఏడుకొండలు, రాణి, ప్రసాదు తదితరులు పాల్గొని కరపత్రాలు పంపిణీ చేశారు.

పంట నష్ట కారకులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-బొల్లాపల్లి : తాను పండించిన పంట తుఫాను తాకిడికి కారకులైన వ్యక్తులపై చర్యలు తీసుకొని తనకు నష్టపరిహారం ఇప్పించాలని బొల్లాపల్లి మండలం గ్రామానికి చెందిన రైతు సూర్య ప్రకాష్ డిమాండ్ చేశారు. వెల్లటూరు గ్రామంలోని నాయుడుపాలెం ఇల్లు రోడ్డులో గల తన రెండు ఎకరాల భూమిలో మిర్చి పంట వేసినట్లు సూర్యప్రకాష్ తెలిపారు. అయితే ఆ ప్రాంతం లంక భూమి కావడంతో కొందరు వ్యక్తులు లంక ప్రాంతాన్ని తమ స్వార్థానికి అక్కడ ఉన్న కాలువను రోడ్డును ధ్వంసం చేశారని, దీంతో మొన్న కురిసిన తుఫాన్ కారణంగా నీరు తన పంట పొలంలోకి చేరుకొని రెండు ఎకరాల్లో చేతికొచ్చిన మిర్చి పంట పూర్తిగా కొట్టుకుపోయిందని రైతు ఆందోళన చేశారు. పంట కోసం ఇప్పటికే రూ.2 లక్షల వరకు ఖర్చు చేసిన తాను ప్రస్తుత పంట నష్టంతో తీవ్ర ఆందోళన కలిగిస్తుందని అన్నాడు. అధికారులు స్పందించి తనకు నష్టపరిహారం ఇప్పించాలని ఆయన కోరారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యాలయానికి గురువారం చేరుకొని తనకు న్యాయం జరిగే విధంగా అధికారులతో సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము మాట్లాడుతూ కొందరు వ్యక్తులు తమ స్వార్థం కోసం రైతు పండించిన పంట నాశనం కావడానికి కారకులవడం సరైన పద్ధతి కాదని హితవుపలికారు. మండల తహశీల్దార్, ఎస్సై తక్షణమే రైతు సూర్య ప్రకాష్ పంట పొలాన్ని సందర్శించి విచారణ చేపట్టాలని, రైతుకు నష్టపరిహారం ఇచ్చేందుకు కృషి చేయాలని రాము కోరారు. ఈ కార్యక్రమంలో బొల్లాపల్లి మండల సీపీఐ కార్యదర్శి పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, రైతు సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఆలయ ఉద్యోగులు

విశాలాంధ్ర-దుర్గి : మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారి దేవస్థానం నందు ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తులుగా పని చేస్తున్న ఉప్పు రామకృష్ణ (జూనియర్ అసిస్టెంట్)రావు నరేష్ (జూనియర్ అసిస్టెంట్)యర్రం రవికుమార్ 'రికార్డ్ అసిస్టెంట్)కేతావత్ కోటేశ్వరావు నాయక్ (రికార్డ్ అసిస్టెంట్)ఉద్యోగులు ఆలయ ఈవో నరసింహబాబు కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి గురువారం చేరుకున్నారు. ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు వినుకొండ పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యాలయంలో గురువారం వినుకొండ నియోజకవర్గ పరిధిలోని 20 మంది బాధితులకు మంజూరైన 21 లక్షల 78 వేల రూపాయల సీఎం ఆర్థిక సహాయ నిధి చెక్కులను వినుకొండ శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేని పేదలను ప్రభుత్వం సీఎం సహాయ నిధి ద్వారా ఆదుకోవడం జరిగింది అన్నారు. ఆరోగ్య శ్రీ అనుమతులు ఉన్న వైద్యశాలలోనే చికిత్స చేయించుకోవాలన్నారు. ఆరోగ్యశ్రీ అనుమతి ఉన్న ఆసుపత్రిలో చికిత్సను పొందవలసినదిగా కోరారు. ఆరోగ్యశ్రీ ఉండి కూడా ఆసుపత్రి యాజమాన్యం వారు నగదును డిమాండ్ చేస్తే తమ దృష్టికి తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు తో పాటుగా నియోజకవర్గ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడిలో సగం పరిహారం అందించాలి : ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: మిగ్‌జాం తుపాను ధాటికి సర్వం కోల్పోయిన రైతన్నలకు పెట్టుబడిలో సగమైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు డిమాండ్ చేశారు. ఎకరాకు సగటున రూ. 40వేల నుంచి రూ. 50వేల వరకు పెట్టుబడి పెట్టి నష్టపోయిన రైతులకు అందులో సగమైన ఉపశమనం అందిస్తే తప్ప మళ్లీ కోలుకునే పరిస్థితి లేదన్నారు. రుణమాఫీ చేసే అవకాశాన్ని కూడా పరిశీలించాలని సూచించారు. నోటికాడికి వచ్చిన పంట నీటిపాలైందని.. ఇప్పుడు ప్రభుత్వం ఆదుకోక పోతే ఆత్మహత్యలే దిక్కనే నిర్వేదంలో రైతులు ఉన్నారన్నారు. నాదెండ్ల మండలం చిరుమామిళ్ల, యడ్లపాడు మండలం లింగారావుపాలెం, గణేశునివారిపాలెం, సందెపూడి, తుర్లపాడు, చిలకలూరిపేట గ్రామీణ మండలం వేలూరు, కుక్కపల్లివారిపాలెంలో పర్యటించిన ప్రత్తిపాటి స్థానిక తెదేపా, జనసేన నాయకులతో కలసి దెబ్బతిన్న వరి, పొగాకు, శనగ, మిరప, పత్తి, మినుము తదితర పంటలను పరిశీలించారు. జనసేన నేత తోట రాజా రమేష్, చిలకలూరిపేట నియోజకవర్గం సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, రాష్ట్ర పార్టీ నాయకులు షేక్ కరీముల్లా, జగన్నాథ రెడ్డి, మద్దూరి వీరారెడ్డి, బండారుపల్లి సత్యనారాయణ జువాజీ మదన్ మోహన్, కామినేని సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి: రామచంద్రా రెడ్డి

విశాలాంధ్ర-మాచర్ల: మీచౌంగ్ తుఫాను తాకిడికి నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నియోజకవర్గంలోని పలు గ్రామాలలో పర్యటించి తడిసిన వరి ధాన్యం, పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మిచౌంగు తుఫాను రాష్ట్ర రైతాంగాన్ని నట్టేట ముంచిందన్నారు. ఆరుకాలం శ్రమించి పంటలు చేతికొచ్చే టైంలో తుఫాను తీవ్ర రూపం దాల్చటం బాధాకరం అన్నారు. విపత్తుల సమయంలో రైతన్నలను అందుకోవటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. వరి పంట నీట మునిగి కంకులన్నీ కుళ్లిపోయే స్థితికి వచ్చాయని దీంతో ఎకరాకు రూ.25 వేల నుంచి రూ.35వేల దాకా పెట్టుబడులు పెట్టి రైతులు నష్టపోయారన్నారు. ఇప్పటికైనా సీఎం జగన్ స్పందించి వరికి ఎకరాకు రూ.20వేల నుంచి రూ.30 వేలు నష్టపరిహారం తోపాటు పంట బీమా, ఇన్పుట్ సబ్సిడీ సొమ్మును వెంటనే రైతుల ఖాతాలో జమ పడేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వంగపాటి నాగరాజు, కొమ్ము కోటేశ్వరరావు, దొడ్డ శీను తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

విశాలాంధ్ర-ఫిరంగిపురం: మండలంలో కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్ట పోయిన రైతులను ప్రభుత్వం గుర్తించి సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎంపిపి షేక్. షహెలా నర్గీస్ అన్నారు. ఎంపిపి పర్యటనలో భాగంగా గురువారం మండలంలోని నుదురుపాడు, మునగపాడు గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులను కలుపుకొని ఎంపిపి మిరప, ప్రత్తి, పొగాకు పంటలను పరిశీలించి రైతులకు జాగ్రత్తలు సూచించారు. రైతులకు వ్యవసాయాధికారులు నిత్యం అందుబాటులో ఉండాలని వ్యవసాయాధికారులకు సూచించారు.

ముంపునకు గురైన పొలాలను పరిశీలించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-పొన్నూరు : సీపీఐ ఆధ్వర్యంలో పంట పొలాలను గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమానికి పొన్నూరు పట్టణ కార్యదర్శి ఆరేటి రామారావు అధ్యక్షత వహించగా పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ వేల ఎకరాలకు నష్టం వాటిల్లిందని అన్నదాతలు కన్నీరు మున్నీరవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు చేతికి వచ్చే సమయంలో తుఫాను వల్ల తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు కన్నీరుమున్నీరు అవుతున్నారన్నారు. అధికారులు వెంటనే రెండు మూడు రోజుల్లో పంటల నష్టాన్ని అంచనా వేసి రైతన్నలకు నష్టపరిహారాన్ని అందించాలని లేని పక్షంలో సీపీఐగా తహాశీల్దార్ కార్యాలయాన్ని పంట నష్టపోయిన రైతులతో ముట్టడిస్తామని పుప్పాల హెచ్చరించారు. మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పెనుగాలులకు పొన్నూరు నియోజకవర్గంలోని పంటలను నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, భారీ వర్షాలకు ఎటు చూసినా పంట పొలాలను వరద నీటిలో మునిగి నీటిలో తేలుతున్న వరి ఓదెలు కోతకు వచ్చి పనలు నేల వాలి నీట మునగడంతో రైతుల ఆశలు గల్లంతయాయని వర్షానికి పడిన పైరంతా తడిసిపోయిందని చేలల్లో నీరు పోయే దారి లేక రైతులు అల్లాడిపోతున్నారని అన్నారు. కోసిన ధాన్యాన్ని రోడ్డుమీద ఆరబోసుకున్నప్పటికీ తడిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతన్నల గోడు ప్రభుత్వానికి చేరాలని అన్నారు. మొక్కజొన్న, మిరప పంటలను తుఫాను కోలుకోలేని దెబ్బతీసి వేలాది ఎకరాలలో రైతులకు నష్టాలను చవిచూపించిందని వారు ఆవేదన చెందారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో నష్టపరిహారం ఇవ్వాలని, త్వరగా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ గుంటూరు జిల్లా కార్యదర్శి కేతినేని అగస్టీన్, రైతు సంఘం నాయకులు గుమ్మడి సురేష్, కత్తుల కోటయ్య, బడే సాయి, చింతల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటలు పరిశీలించిన సీపీఐ, రైతు సంఘం నాయకులు

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలోని మాచవరం గ్రామంలో గురువారం సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల నాయకులు పర్యటించారు. తుఫాన్ ప్రభావం వలన దెబ్బతిన్న మిర్చి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఎకరాకు లక్ష రూపాయలకు పైగా పెట్టుబడి పెట్టి పంటలను సాగుచేస్తున్నారని అన్నారు. ఈదురుగాలులతో కూడిన వర్షం వలన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. ఈ వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రొడ్డా అంజిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల నాయకులు చిట్యాల శ్రీనివాసరెడ్డి, సీపీఐ మండల నాయకులు శంకర రెడ్డి, బ్రహ్మారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

విశాలాంధ్ర-దుర్గి : అడిగొప్పల గ్రామ అభి వృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ నలబోతు వెంకటేశ్వర్లు(చిన్నబాయి) తెలి పారు. ఆరు మాసాల క్రితం సర్పంచిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ సచివాలయంలో విశాలాంధ్ర ప్రతినిధితో మాట్లాడారు. గ్రామంలో మౌలిక సదుపాయాలైన రోడ్లు, తాగు నీరు, డ్రైనేజీ, వీధిలైట్లు కల్పనకు కృషి చేస్తానన్నారు. గ్రామ పెద్దలు, నాయకులు, అధికారులను సమన్వయం చేసుకుంటూ అభివృద్ధిలో గ్రామాన్ని ముందుకు తీసుకు వెళ్ళతానని అన్నారు. గ్రామంలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథ కాలు అందేలా చూస్తానని వెల్లడించారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి బటన్ నొక్కి సంక్షేమ పథకాల లబ్ధిని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి సహాయసహకారాలు, సూచనలు, సలహాలకు అనుగుణంగా పనిచేసి గ్రామాభివృద్ధికి తోడ్పతానని వివరించారు. తనపై నమ్మకం ఉంచి సర్పంచి పదవిని అప్పగించిన పిన్నెల్లి బ్రదర్స్‌కు, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.

పంట పొలాల్లో నీటిని బయటకు పంపాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : తుఫాను ప్రభావంతో పంట పొలాల్లో ఉన్న నీటిని బయటకు పంపటానికి రైతులు ప్రయత్నించాలని, వరి పొలంలో ఉప్పు ద్రావణం పిచికారి చేయాలని పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి తెలిపారు. గురువారం మండలంలోని పలు పంట పొలాలను ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ మెట్ట పంటలైన ఖరీఫ్ పత్తి, మిరప పంటల చేనులలో వర్షపు నీరు నిలవకుండా, వర్షపు నీరు వేగగా, సులభముగా కొట్టుకుపోయే విధముగా చేల గట్లలో ఎక్కువ సంఖ్యలో వాలుకూ నిలువుగా గండ్లు చేయాలని సూచించారు. పత్తి పంట మూడవ తీతకు కాయలు విచ్చుకుని పత్తి తీతకు సిద్ధమైన కాయలనుంచి పత్తిని తీయడం, మిరపలో తయారైన పచ్చి మిరప, పండు మిరపను చేను నుంచి కోసి అధిక వర్షముల నుంచి కాయలు తడవకుండా, బూజు పట్టకుండా కాపాడుకో వచ్చన్నారు. విల్ట్ తెగులు సోకకుండా బైటాక్స్/మ్యాన్ కో జెబ్ డ్రెంచింగ్ విధానంను అనుసరించి, పొటాషియం నైట్ రైట్ పిచికారి చేయాలన్నారు. యూరియా, పొటాష్ మొక్కల మొదట్లో పాకెట్ ద్వారా అమలు చేయాలని కోరారు. నరసరావుపేట సహాయ వ్యవసాయ సంచాలకుల ు(రెగ్యులర్) పి.మస్తానమ్మ, చిలకలూరిపేట మండల వ్యవసాయ అధికారి శ్రీలత, జీపీ శ్రీనివాసరావు, వీవీఏలు, రైతులు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకొంటుంది

విశాలాంధ్ర-రొంపిచర్ల: మిచాంగ్ తుపాన్ ప్రభావం వలన నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకొంటుందని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలో వడ్లమూడివారిపాలెం, కొనకంచివారిపాలెం, రొంపిచర్ల గ్రామాలలో గురువారం నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఆయా గ్రామాలలో మిచాంగ్ తుఫాన్ ప్రభావం వలన దెబ్బతిన్న మిర్చి, మొక్కజొన్న, మంచిశనగ, వరి, మినుము, ప్రత్తి పంటలను వ్యవసాయ, ఉద్యానవనశాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ వలన రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. మండలంలో 5వేలకు పైగా ఎకరాలలో పంటలు దెబ్బతిన్నాయని అన్నారు. ఈ వర్షాల వలన దెబ్బతిన్న పంటల వివరాలను అంచనా వేసి ప్రభుత్వమునకు నివేదిక పంపాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం దెబ్బతిన్న పంటల వివరాలు పూర్తి స్థాయిలో నివేదిక వచ్చిన తరువాత రైతులను ఆదుకొంటుందని అన్నారు. రైతులు ధైర్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జి. అంకారావు,వ్యవసాయశాఖ ఏడిఏ పి.మస్తానమ్మ,ఎంపిపి గడ్డం వెంకట్రావు, ఆయా గ్రామాల సర్పంచులు పొనుగోటి వెంకట్రావు, మాజీ సర్పంచ్ గెల్లి చిన కోటిరెడ్డి, వైసిపి నాయకులు, ఉద్యానవన శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఓట్ల తొలగింపుపై ప్రమాణానికి సిద్ధమా?

విశాలాంధ్ర-శావల్యాపురం: టిడిపి సానుభూతిపరుల ఓట్లు తొలగించడానికి బొందిలపాలెం వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు ఎవరు ఫారం 7 పెట్టలేదని ప్రమాణానికి సిద్ధమని టిడిపి నాయకులు కూడా సిద్ధమా అని వైసీపీ నాయకులు బోడాల వీరాంజనేయులు సవాల్ విసిరారు. మండలంలోని స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో తహశీల్దార్ షేక్ జాన్ సైదులు కలసి ఫారమ్7 దుర్వినియోగంపై విచారణ జరిపించాలని గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్చార్జ్ సర్పంచ్ చింతా విజయ్ కుమార్, బోడాల వీరాంజనేయులు మాట్లాడుతూ అమాయక ప్రజల ఓట్లను తొలగించేందుకు ఫారమ్7 అప్లైచేసి ప్రజలలో పబ్లిసిటీ కోసం పత్రికలకు ఎక్కడం సరైన విదానం కాదని హితవు పలికారు. ఈ విషయంపై చర్చకు సిద్ధమని, లేదా గ్రామంలో ఉన్న అడవి పేరంటాలమ్మ తల్లి వద్ద ఆ ఓట్లు తొలగించేందుకు మేము దరఖాస్తు చేయలేదని ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వారి వెంట సోమేపల్లి వీరాంజనేయులు, అల్లూరి వెంకట్రావు, అల్లూరి వెంకయ్య, సోమేపల్లి గోవిందరాజులు,బోడాల ప్రసాదరావు, సోమేపల్లి వెంటేశ్వర్లు, తోటా రవికుమార్, కుంచాల శ్రీనివాసరావు, పల్లెబోయిన కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాప్యంతో గ్రామ నౌకరు మృతి

విశాలాంధ్ర-దుర్గి : ఆత్మకూరు గ్రామ నౌకర్ పఠాన్ మస్తాన్ ఖాన్ వృద్ధాప్యంతో గురువారం మృతి చెందాడు. తోటి నౌకర్లు, వీఆర్వోలు మస్తాన్ ఖాన్ ఆయన పార్థీవ దేహంపై పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చుల నిమిత్తం రూ,15వేలు నగదు జూనియర్ అసిస్టెంట్ నూతక్కి రత్న కుమార్ అందజేశారు. వీఆర్వోలు ఎస్.కోటేశ్వరరావు, తగరం కోటేశ్వరరావు, ఎం.కిరణ్, విఆర్ఏలు మస్తాన్ వలి, శ్రీను, కరీముల్లా, గ్రామ పెద్దలు బ్యంగా లింగయ్య తదితరులు ఉన్నారు.

మానవత్వం చాటిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అద్దంకి : ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ మానవత్వం చాటారు. గురువారం అద్దంకి పట్టణంలో పలు కార్యక్రమా లకు హాజరై సంతమాగులూరు వైపుకు వెళుతున్న ఎమ్మెల్యే రవికుమార్‌కు దామావారిపాలెం సమీపంలో ప్రమాదం జరిగి ఉండటాన్ని గమనించిన ఎమ్మెల్యే వెంటనే కారు ఆపి ఘటనా స్థలికి వెళ్ళారు. ఇరువురు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకనడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయని ప్రమాదం జరిగి 20 నిమిషాలు గడచినా వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందిం చినా స్పందన లేదని స్థానికులు తెలపడంతో పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే తన వ్యక్తిగత సిబ్బంది ద్వారా ప్రైవేట్ అంబులెన్స్‌ను పిలి పించి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. స్థానిక వైద్యులతో చరవాణిలో మాట్లాడి క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితి గురించి అడిగారు. ప్రమాదంలో అధిక రక్తస్రావం జరగడంతో ఒకరు చనిపోయారని, మరొకరికి మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలిస్తున్నట్లు వైద్యులు ఎమ్మెల్యేకు వివరించారు.

ఎస్టీ కాలనీని సందర్శించిన కృష్ణచైతన్య

విశాలాంధ్ర-అద్దంకి ; మిచౌంగ్ తుఫాన్ తాకిడికి వర్షపు నీటిలో ఇళ్ళు మునిగి ఇబ్బందులు పడుతున్న సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామంలోని ఎస్టీ కాలనీ వాసులను గురువారం నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పరామర్శించారు. అధికారులతో మాట్లాడి ప్రభుత్వం నుండి రావాల్సిన నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని ఎస్టీ కాలనీవాసులకు హామీ ఇచ్చారు. అనంతరం గ్రామ నాయకులు ఏర్పాటు చేసిన భోజన సదుపాయంలో కృష్ణచైతన్య పాల్గొని బాధితులకు భోజనం పంపిణీ చేశారు.

శుభకార్యక్రమాలకు హాజరైన కృష్ణచైతన్య

విశాలాంధ్ర-అద్దంకి ; పట్టణంలో గురువారం జరిగిన పలు శుభ కార్యక్రమాలకు నియో జకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య హాజరయ్యారు. పట్టణంలోని కాకానిపాలెంకు చెందిన మెల్లెంపూడి మోహన్‌చెందు కుమార్తెల నూతన ఓణీల బహుకరణకు హాజరై చిన్నారులు హేమశ్రీవల్లి, రేణుక చౌదరిలను ఆశీర్వదించారు. మిద్దెబోయిన శ్రీనివాసరావు కుమారుని వివాహానికి హాజరై వరుడు ఆదిశేఖర్‌ను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, వైసీపీ నాయకులు సందిరెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను వెంటనే ఆదుకోవాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మాజీమంత్రి గాదె వెంకటరెడ్డి తనయుడు వైయస్సార్‌సీపీ బాపట్ల నియోజకవర్గం నాయకులు గాదె మధుసూదన రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తుఫాను ప్రభావం వలన రైతులకు అపారం నష్టం కలిగించిందన్నారు. ముఖ్యంగా బాపట్ల నియోజకవర్గంలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి చేతికి వచ్చిన వరి పంట పూర్తిగా నష్టపోవడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మిర్చి, పొగాకు, పత్తి, మినుములు, కంది పంటలు భారీ వర్షాలకు పూర్తిగా తడిసిపోయి నీట మునగడం వలన రైతన్నలకు అపార నష్టం ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే నష్ట నివారణ చర్యలు చేపట్టి, పంట నష్టపోయిన రైతులకు త్వరితగతిన పంట నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వ పరంగా అందవలసిన సహాయాన్ని వెంటనే రైతులకు అందించాలని కోరారు.

పొలాలు పరిశీలించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర - సంతమాగులూరు : మండలం లోని కొమ్మాలపాడు, ఏల్చూరు, మామిళ్ళపల్లి ,మక్కినవారిపాలెం గ్రామాల్లో తుఫాన్ దాటికి నష్టపోయిన పంట పొలాలను సీపీఐ ఆధ్వర్యంలో పర్యటన పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు ఎన్నో ఆశలతో సాగు చేసిన పంటలను తుఫాను తుడిచి పెట్టడంపై చాలా వేదనతో ఉన్నారన్నారు. సాగుకు ఖర్చు చేసిన ఒక్క రూపాయి కుడా రాదని బాధలో అన్నదాతలు భోరున విలపిస్తున్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకుని తక్షణమే పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పొలాలు పరిశీలించిన వారిలో మండల సహాయ కార్యదర్శి కాలుష్య గారి ఖాదర్‌బాషా, రైతు సంఘం నాయకులు మొగిలి వెంకటేశ్వర్లు ,ఏఐటీయూసీ నాయకులు మేకల రమణయ్య, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

నూతన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయండి

విశాలాంధ్ర - చీరాల : ప్రజల స్థిరాస్తి హక్కులను న్యాయ వ్యవస్థ పరిధి నుండి తొలగించి రాజకీయా కబంధ హస్తలలోకి తీసుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2022 ద్వారా అవకాశం ఉందని చీరాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరవ రమేష్ అన్నారు.గురువారం పట్టణంలో ఏపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2022కి వ్యతిరేకంగా న్యాయ వాదులు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు న్యాయ వాదులు మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన భూ చట్టంలో రాజకీయ జోక్యం ఉండే అవకాశం ఎక్కువగా ఉందన్నారు.నూతనంగా ఏర్పాటు చేసిన చట్టంలో కోర్టుకు వెళ్లి న్యాయం పొందే అవకాశం పేదవాడికి లేదని,రాష్ట్ర స్థాయి రెవెన్యూ ట్రిబ్యునల్ తీర్పులపై మాత్రమే హైకోర్టును ఆశ్రయంచవచని చట్టంలో పేర్కొన్నారన్నారు.భూ సమస్యలు తలెత్తితే సదరు తీర్పులు రెవెన్యూ అధికారుల విచక్షణ మీద ఆధారపడే అవకాశం ఉందని ప్రభుత్వం ఈ ప్రజా వ్యతిరేక చట్టాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పుష్పరాజు, భాను,మస్తాన్ రావు,టీడీపీ నాయకులు గజవల్లి శ్రీనివాసరావు, కౌతావరపు జనార్దన్,జనసేన నాయకులు గూడూరు శివరామ ప్రసాద్, సీపీఎం నాయకులు కొండయ్య,బాబురావు,లింగం జయ రాజు,దళిత బహుజన పార్టీ నాయకులు షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన రహదారికి మరమ్మతులు చేయండి

విశాలాంధ్ర - చీరాల : పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నచందంగా తయారైంది ఈపురుపాలెం ప్రధాన రహదారి పరిస్థితి. వివరాలలోకి వెళితే ఈపురుపాలెం పంచాయతీలోని ప్రధాన రహదారి గుంతలు పడి రవాణా దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. అసలే గుంతలు దానికి తోడు వర్షాలు రోజు వారీగా వెళ్ళేవారైతే గుంటలు ఉన్నాయి అని నిదానంగా వెళ్లి కింద పడకుండా తప్పించుకుంటున్నారు. అదే నిత్యం రాకపోకలు సాగించని వ్యక్తులు అతి వేగంతో ప్రయనిస్తే అంతే సంగతులు.చీరాల నుంచి వందల వాహనాలు ఈ ప్రధాన రహదారి గుండా గుంటూరు, విజయవాడ వైపు వెళ్తుంటాయి, అధికారులు సైతం నిత్యం కలెక్టరేట్‌కు ఈ దారి గుండానే ప్రయాణిస్తారు కానీ మరమ్మత్తులు చేసిన దాఖలాలు లేవు.ఇప్పటికైనా ఈపురుపాలెం ప్రధాన రహదారిలోని ఈపురుపాలెం ఎస్ టర్నింగ్,హైస్కూలు దారిలోని గుంతలు పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్
- పంట పొలాల పరిశీలన

విశాలాంధ్ర-పర్చూరు : మిచౌంగ్ తుఫాన్ వలన కురిసిన వర్షాలకు పంటలు తీవ్రంగా నష్టం జరిగిందని, ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ డిమాండ్ చేశారు. గురువారం నష్టపోయిన పంటలను మండలంలోని వీరన్నపాలెం వద్ద పరిశీలించారు. ఈ సందర్భంగా జల్లి విల్సన్ మాట్లాడుతూ పర్చూరు నియోజకవర్గంలో ప్రధానంగా మిరప, మొక్కజొన్న, పొగాకు, మినుము, వరి పంటలకు పూర్తిగా నష్టం జరిగిందని తెలిపారు. రైతులు ఎకరాకు రూ.30 వేలు ఖర్చు చేశారని, రైతుల జీవనం అస్తవ్యస్తం అయిందని తెలిపారు. బ్యాంకులలో ఉన్న రుణాలను రద్దుచేయాలని, సిఎం ప్రకటనలను వాస్తవం చేయాలని విల్సన్ తెలిపారు. రైతులకు ప్రభుత్వం ఉచితంగా విత్తనాలను, ఎరువులను అందించాలని, దానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. వీరి వెంట సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు జల్ది భాగ్యశ్రీధర్, బత్తుల శామ్యూల్, సీపీఐ చీరాల మండల కార్యదర్శి కోలా వీరాంజనేయులు, నాయకులు అచ్చుతిని బాబురావు, రైతులు ఆర్.అబ్రహాం, సాధు వీరయ్య, తదితరులు ఉన్నారు.

1150 మంది పోలీసులతో సీఎం పర్యటన బందోబస్తు: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బాపట్ల పర్యటనలో భాగంగా 1150 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. సీఎం పర్యటనపై బందోబస్త్ నిర్వహించే పోలీసులకు బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్‌జిందాల్ సిబ్బందికి సీఎం పర్యటనపై పలు సూచనలు చేశారు. బీడీ టీమ్‌లు ప్రతి ఒక్కరినీ తనిఖీ చేసి అనుమతించాలన్నారు. కాన్వాయి పార్టీ, రోప్ పార్టీల విధులు నిర్వహణపై పూర్తి వివరాలు తెలియజేశారు. రూఫ్‌టాప్‌లలో విధులు నిర్వహించే వారు ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. 4 గురు డిఎస్పీలు, 17 మంది సీఐలు, 54 మంది ఎస్.ఐలు ఉన్నారన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించి హైవే పై వచ్చు వాహనాలను దారిమళ్లించాలని అధికారులను ఆదేశించారు. అందరూ సమయపాలన పాటిస్తూ, డ్యూటీ పాస్ పోర్ట్‌లో ఎవరికి నిర్ణయించిన ప్రదేశాలలో వారు పూర్తి సామర్థ్యంతో బందోబస్త్ విధులు నిర్వహించాలన్నారు. ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. విధులు పట్ల ఎవరైనా అలసత్వం ప్రదర్శించిన, గైర్హాజరు అయిన శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి పి.మహేష్, బాపట్ల, చీరాల, రేపల్లె డి.ఎస్.పిలు టి.వెంకటేశ్వర్లు, ఎస్. ప్రసాద్ రావు, టి.మురళీకృష్ణ, ఎస్సీ - ఎస్టీ సెల్ డిఎస్పి ఏ.వి రమణ, ఏ.ఆర్ డి.ఎస్.పి ఎం.డి.హెచ్ ప్రేమ్ కుమార్, డి.ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

నేడు జగన్ బాపట్ల పర్యటన

విశాలాంధ్ర - బాపట్ల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం జిల్లాలో పర్యటించనున్నారని సీఎంఓ నుంచి సమాచారం వచ్చిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సమాచారం రావడంతో హెలిప్యాడ్ ప్రాంతం,సీఎం పర్యటించే ప్రాంతాలను జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా,జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,జిల్లా సంయుక్త కలెక్టర్ సి.హెచ్ శ్రీధర్,బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి కలిసి గురువారం పరిశీలించారు.మిచౌంగ్ తుపానుతో నీట మునిగిన పంటలను ముఖ్యమంత్రి పరిశీలిస్తారని కలెక్టర్ చెప్పారు.బాపట్ల వద్ద తుపాను తీరం దాటడంతో పంటలు అధికంగా దెబ్బతిన్నాయన్నారు.ముఖ్యమంత్రి శుక్రవారం ఉదయం బాపట్లకు చేరుకోనున్న నేపథ్యంలో హెలిప్యాడ్ సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో తుపాను ప్రభావం,అధికార యంత్రాంగం తీసుకున్న సహాయక చర్యలపై ఫోటో ప్రదర్శన నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.నిర్వాసితులైన బాధితులు రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడటానికి ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయాలన్నారు. వి.ఐ.పి.ల గ్యాలరీ హెలి ప్యాడ్ సమీపంలోఉండాలన్నారు.కర్లపాలెం మండలం పాత సందాయపాలెం వద్ద నీటిలో ఉన్న మిర్చి పంట,బుద్దాం గ్రామంలో తుంగభద్ర కాల్వ బ్రిడ్జి పక్కనే నీట మునిగిన వరి పంటలను ముఖ్యమంత్రి పరిశీలించే ప్రాంతాలను ఆయన పరిశీలించారు.తదుపరి కలెక్టరేట్ ఆవరణలోని పోలీస్ కవాతు మైదానంలో హెలిప్యాడ్ చేయాలని లేకుంటే ప్యాడిసన్‌పేట వద్ద జాతీయ రహదారిపై హెలిప్యాడ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు.ఆయన వెంట ముఖ్యమంత్రి భద్రతా బృందం అధికారులు,బాపట్ల ఆర్డిఓ జి.రవీందర్,జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

నేడు టీడీపీ అధినేత చంద్రబాబు బాపట్ల పర్యటన

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : టీడీపీ అధినేత చంద్రబాబు శుక్రవారం బాపట్లలో తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులను పరామర్శించనున్నట్లు టిడిపి నియోజకవర్గ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో టిడిపి,జనసేన పార్టీ నాయకులతో కలసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు శుక్రవారం వేమూరు,తెనాలి,బాపట్ల నియోజకవర్గాల్లో చంద్రబాబు పర్యటిస్తారని శుక్రవారం రాత్రికి బాపట్ల పార్టీ కార్యాలయం వద్ద చంద్రబాబు బస చేస్తారన్నారు. శనివారం పర్చూరు,ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో చంద్రబాబు పర్యటిస్తారని వేగేశన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు సలగల రాజశేఖర్,ఏపూరి భూపతిరావు,గొలపల శ్రీనివాసరావు,జనసేన నాయకులు కర్లపాలెం మండలం అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ,చిలకల సురేంద్ర,భావపురి దివ్యాంగుల సంఘం అధ్యక్షులు గోగన ఆదిశేషు దాసరి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం దుర్మార్గపు చర్య

విశాలాంధ్ర - బాపట్ల : ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం చేయడం దుర్మార్గపు చర్య అని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ మండిపడ్డారు. మండలంలోని భర్తీపూడి గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని వైసిపికి చెందిన కొంతమంది ధ్వంసం చేశారాని నరేంద్రవర్మ ఆరోపించారు.ఎమ్మెల్యే కోన రఘుపతి దీనికి నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.ప్రశాంతమైన సంస్కృతికి అలవాటుపడిన భర్తిపూడి గ్రామంలో ఇటువంటి చర్యలను ప్రోత్సహించి ప్రజల మధ్య చిచ్చుపెట్టాలని చేసే ప్రయత్నాన్ని తిప్పి కొట్టాలన్నారు.ఇటువంటి పనికిమాలిన రాజకీయాలు చేసి పబ్బం గడుపుకోవాలని చేసే ప్రయత్నం వైసీపీ నాయకులు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.తుఫాన్‌లో నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం సాయం చేయడం చేతకాక విషయం ప్రక్కదారి పట్టించేందుకు దుశ్చర్యకు పాల్పడ్డారన్నారు. అప్పికట్ల సెంటర్లో పార్టీ నాయకులతో కలిసి పెద్దఎత్తున రాస్తారోకో చేపట్టారు.గుంటూరు,చీరాల వైపు వెళ్లే వాహనాలు పెద్ద ఎత్తున నిలిచిపోయాయి.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జగన్ పర్యటనపై భద్రతా ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర - బాపట్ల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శుక్రవారం జిల్లాలో మిచౌంగ్ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించడానికి రానున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష,శాసనసభ్యులు కోన రఘుపతి గురువారం బాపట్లలోని హెలీప్యాడ్ ప్రాంతం పరిశీలించారు. అదేవిధంగా కర్లపాలెం మండలం కొత్తనందాయపాలెం, బుద్దాం గ్రామాల్లో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి రైతులతో ముఖాముఖి మాట్లాడతారన్నారు. సాధారణ ప్రజలకు, ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని,ప్రత్యామ్నాయ మార్గాలలో ట్రాఫిక్ దారిమళ్ళించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు.

ఎస్సీ,ఎస్టీ మహిళలకు ఆటోలు పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పొదుపు సంఘాలలో సభ్యులైన వారికి ప్రభుత్వం మహిళా శక్తి పేరుతో ఆటోలను పంపిణీ చేస్తున్నారని కలెక్టర్ రంజిత్‌బాషా తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం ఎస్సీ ఎస్టీ మహిళలకు కలెక్టర్ రంజిత్ భాష, ఎమ్మెల్యే కోన రఘుపతి ఆటోలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొదుపు సంఘాల సభ్యులైన ఎస్సీ,ఎస్టీ మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా 660 మందికి ఆటోలు అందజేయాలని లక్ష్యంగా పెట్టుకోగా మొదటి విడతలో భాగంగా జిల్లాలో 9 మందికి పంపిణీ చేశారన్నారు. డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ బి.అర్జున్ రావు మాట్లాడుతూ ఆటో కొనుగోలుకు అయ్యే ఖర్చులో కేవలం 10 శాతం లబ్ధిదారులు భరిస్తే మిగిలిన 90 శాతం మొత్తాన్ని ప్రభుత్వం సెర్ప్ ఉన్నతి ద్వారా అందిస్తుందన్నారు. 90శాతం రుణాన్ని కేవలం అసలు మొత్తం 48 నెలవారి కిస్తీల రూపంలో చెల్లించే వెసులబాటు కల్పించిందని తెలిపారు.ఆటోలను లబ్ధిదారుల పేరుతో రిజిస్ట్రేషన్ చేసి అందిస్తున్నట్లుగా తెలిపారు.

నీటి పారుదలకు అడ్డంకులు తొలగించాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలం లోని చీరాలనగర్, పాతచీరాల, కొత్తపాలెం పంచాయతీల పరిధిలో మిచౌంగ్ తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను స్థానిక ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి పరిశీలించారు. రోశయ్య బ్రిడ్జి, సైపింగ్ బ్రిడ్జి,పాలేటి రామారావు బ్రిడ్జిలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు గుర్రపు డెక్కను తొలగించి నీటి పారుదలకు ఎటువంటి ఆటంకాలు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డీ.ఓ సరోజినీ, తహశీల్దార్ ప్రభాకర రావు, డ్రైనేజీ డీఈ సుబ్బారావు,మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు,మండలం పార్టీ అధ్యక్షులు ఆసాది అంకాల రెడ్డి,బక్కా అద్దంకిరెడ్డి,పృథ్వి ధనంజయ,బక్కా శ్రీనివాసరెడ్డి, ముచ్చు దేవేంద్ర,బోయిన బాజీరెడ్డి,ఆసాది దశరథరామి రెడ్డి,కుంచాల రత్నారెడ్డి,బక్కా శివనాగులరెడ్డి,దేవు అద్దంకి రెడ్డి,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు నీటిలో ఉంటే పాలకులకు పట్టాదా..?

విశాలాంధ్ర - కర్లపాలెం : ప్రజలు వరద నీటిలో ఉంటే పాలకులకు పట్టాదా అని సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్ ప్రజాప్రతినిధులను, అధికారులను సూటిగా ప్రశ్నించారు. కర్లపాలెం పంచాయితీ పాత మసీదు రోడ్డులో నడుం లోతుల్లో వరద నీటిలో కాలనీ ప్రజలతో కలిసి ప్రభుత్వానికి తమదైన శైలిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేబీ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలపై పన్నుల రూపంలో దోచుకోవటమే కానీ ప్రజల సమస్యలు ప్రభుత్వాలకు పట్టడం లేదన్నారు. వర్షం నీరు నిలవటం వలన పాములు, విష సర్పాలు ఇళ్లల్లోకి వస్తున్నాయన్నారు. జనావాసాల మధ్య వర్షం నీరు ఈ స్థాయిలో నిలిచి ఉన్నా అధికారుల కళ్లకు కనపడటం లేదా అని మండిపడ్డారు. మీరు ఇటువంటి ప్రదేశాల్లో జీవనం సాగించగలరా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలు పట్టని పాలకులు ప్రజలకు సేవ చేయని అధికారులు రానున్న రోజుల్లో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. నీటిని తొలగించకపోతే విషజ్వరాలు ప్రబిలే అవకాశం ఉందన్నారు. వ్యవసాయ కార్మికులు, కూలీలు నివాసం ఉండే ఈ ప్రదేశాలను అధికారులు, పాలకులు పట్టించుకోకపోవటం సిగ్గుచేటన్నారు. రెండు రోజుల్లో నీటిని తొలగించి బ్లీచింగ్ చల్లకుంటే కాలనీవాసులతో కలిసి కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని శ్రీధర్ హెచ్చరించారు. శ్రీధర్ వెంట కాలనీవాసులు షేక్ జిలానీ, షేక్ షబ్బీర్, షేక్ ఆలీ, పిట్టు శ్రీనివాసరెడ్డి, షేక్ మస్తాన్ (టైలర్) షేక్ కాలేషా, షేక్ అల్లాభక్షు తదితరులున్నారు.

పశుపోషకులకు ఉచితంగా దాణా పంపిణీ

విశాలాంధ్ర - నిజాంపట్నం : పశుపోషకుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య, మండల సచివాలయాల కన్వీనర్ నాజర్ ఖాన్ అన్నారు.మండలంలో తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న పశుపోషకులకు జిల్లా కలెక్టర్ నిధుల నుంచి పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి రైతులకు ఉచితంగా సంపూర్ణ మిశ్రమ దాణా పంపిణీ కార్యక్రమాన్ని పశుసంవర్ధక శాఖ జిల్లా జేడీ హనుమంతరావు అధ్యక్షతన శుక్రవారం నిజాంపట్నంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న పశుపోషకులకు ప్రభుత్వం అండగా ఉంటూ సహాయ, సహకారం అందించడం గొప్ప విషయమని తెలిపారు.పశుసంవర్ధక శాఖ జిల్లా జేడీ హనుమంతరావు మాట్లాడుతూ నిజాంపట్నం మండలానికి సంబంధించి నిజాంపట్నం, కూచినపూడి ప్రభుత్వ పశు వైద్యశాలల పరిధిలోని గ్రామాల పశుపోషకులకు మొత్తం 16 టన్నుల సంపూర్ణ మిశ్రమ దాణా (టిఎంఆర్) వచ్చిందని తెలిపారు.పశుపోషకులకు ప్రభుత్వం అందిస్తున్న ఈ సహకారాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకొవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోలేరమ్మ, పశుసంవర్ధక శాఖ ఏడి నరేంద్ర, నిజాంపట్నం పశువైద్యాధికారి డాక్టర్ శివకుమారి, కూచినపూడి పశువైద్యాధికారి డాక్టర్ హేమ ప్రియ, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, పసుపోషకులు పాల్గొన్నారు.

తుపాను బాధితుల్ని ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో నియోజవర్గంలో ప్రజలకు తీవ్ర నష్టం జరిగిందని,ప్రభుత్వం సత్వరమే ఆదుకోవాలని తెదేపా ఇంఛార్జి ఎం.ఎం కొండయ్య అన్నారు.తెదేపా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పంట పొలాలు నీటమునగడంతో పాటు వరి,మొక్కజొన్న,మినుము,దోస,కూరగాయల రైతాంగమంతా తీవ్రంగా నష్టపోయారన్నారు.వాటిని సందర్శించినప్పుడు నష్టాన్ని ప్రభుత్వానికి విన్నవించి న్యాయం చేయ వలసిందిగా కోరారన్నారు.ఈ ప్రభుత్వం తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని,మత్స్యకారులను, చేనేతల్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.శుక్రవారం జిల్లాలో తెదేపా అధినేత చంద్రబాబునాయుడు పర్యటిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మామిడిపాక హరిప్రసాద్,గంజి పురుషోత్తం,డేటా నాగేశ్వరరావు,గజవల్లి శ్రీనివాసరావు,కొండ్రు రత్నబాబు,ఉసురుపాటి సురేష్,కౌతరపు జనార్దనరావు, అంగిరేకుల వెంకటేశ్వరరావు,అనపర్తి రత్నబాబు,దగ్గుబాటి వెంకటరావు,కుంచాల రామాంజనేయులు,విన్నకోట జగదీష్,పృథ్వి రామారావు,గోసాల శ్రీను,వంగపాటి నరసింహారావు,భువనగిరి గురునారాయణ,పఠాన్ అయుబ్,పొట్టేటి రాజేశ్వరి,పెదవల్లి శంభు ప్రసాద్,అడ్డగడ్డ రామయ్య,లావేటి శ్రీనివాస తేజ,అలపన అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనతో ట్రాఫిక్ మళ్లింపు

విశాలాంధ్ర - బాపట్ల : సీఎం జగన్ పర్యటన నేపథ్యంలో ఎస్పీ వకుల్‌జిందాల్ బాపట్లలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. రేపల్లె , చెరుకుపల్లి వైపు నుండి బాపట్లకు వచ్చు వాహనాలను యాజలి - గుడిపూడి మీదగా బాపట్ల - పొన్నూరు మార్గంలో దారి మళ్లించారు. బాపట్ల నుండి రేపల్లె, చెరుకుపల్లి వైపు వేళ్ళు వాహనాలను గుడిపూడి - యాజలి మీదుగా దారి మళ్ళించారు. బాపట్లలోని హీరో మోటార్ సైకిల్ షో రూమ్ జంక్షన్ నుండి బాపట్ల ఇంజినీరింగ్ కాలేజీ దగ్గరలో ఉన్న జంక్షన్ వరకు హైవే పైకి వాహనాలకు అనుమతి లేదన్నారు. చీరాల వైపు నుండి సూర్యలంకు వచ్చు వాహనాలు బాపట్ల ఇంజినీరింగ్ కాలేజీ దగ్గరలో ఉన్న జంక్షన్ నుండి బాపట్ల టౌన్ లోకి వచ్చి గడియార స్థంభం సెంటర్ మీదుగా సూర్యలంకకు వెళ్లాన్నారు. సూర్యలంక వైపు నుండి వచ్చు వాహనాలు హైవే పైకి అనుమతి లేదని బాపట్ల పట్టణంలోని గడియార స్థంభం సెంటర్ నుండి చీరాల (లేదా) గుంటూరు వైపుకు వెళ్లాలని ఎస్పీ సూచించారు.

సీఎం జగన్ పర్యటన షెడ్యూల్ ఇదే

విశాలాంధ్ర - బాపట్ల : సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం 1:05కు మరుప్రోలుపాలెం రోడ్డులో 216 జాతీయ రహదారిపై వాయుమార్గం ద్వారా చేరుకుంటారు. 1:10 వరకు ప్రజాప్రతినిధులను కలుస్తారు. 1:15 నుంచి 1:40 వరకు వరదలకు నీట మునిగిన ఫోటో స్టాల్స్‌ను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడతారు. 1:50 కి కర్లపాలెం మండలం పాతనందాయపాలెం వద్ద నీట మునిగిన మిర్చి పంటలను పరిశీలిస్తారు. 2:40 కి బుద్దాం గ్రామంలో నీట మునిగిన వరిపైర్లను పరిశీలించి రైతులతో ముఖాముఖిగా మాట్లాడతారు. అనంతరం 3:30కి హెలీప్యాడ్ వద్దకు చేరుకుని తిరిగి ప్రయాణమవుతారని సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు.

విశాలాంధ్ర

బాపట్ల జిల్లా

పంటలు కాపాడుకునేందుకు రైతుల ఇక్కట్లు

విశాలాంధ్ర-కొల్లూరు : తుపాను కారణంగా నీట మునిగిన పంటలను కాపాడుకునేందుకు రైతులు తాపత్రయ పడుతున్నారు. మిచౌంగ్ తుపాను కారణంగా కొల్లూరు మండల పరిధిలో సాగులో ఉన్న సుమారు 7 వేల ఎకరా లలోని వరి పంటతోపాటు, 900 ఎకరాలలో సాగులో ఉన్న అరటి, మినప పంట లకు తీవ్ర నష్టం వాటిల్లింది. తుపాను తీరం దాటిన అనంతరం కురిసిన భారీ వర్షం కారణంగా పంటలు వర్షపు ముంపునకు గురయ్యాయి. బుధవారం తుపాను కారణంగా తడిచిన పంటలను కాపాడుకునేందుకు రైతులు తీవ్రంగా శ్రమించారు. కొల్లూరు సమీపంలో ఓదులపై ఉన్న వరి మూడు రోజులుగా వర్షపు నీటిలో నానుతున్న వరి ఓదుల నుంచి మొలకలు వస్తుండటంతోపాటు, వర్షానికి తడిచిన ధాన్యపు రాశుల నుంచి సైతం మొలకలు వస్తుండటం రైతాంగాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తుంది. తుపాను కారణంగా నష్టపోయిన పంటలను పరిశీలించి ప్రభుత్వం పంట నష్ట అంచనాలను రూపొందించి ఆదుకోవాలని రైతులు ఆకాంక్షిస్తున్నారు.

యుద్ధప్రాతిపదికన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-అద్దంకి; ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున రైతులు తీవ్రంగా నష్టపోయారని చేతికి అందివచ్చిన పంట దెబ్బతినడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు.గురువారం ఆయన జె.పంగులూరు మండలంలోని జనకవరం,కొండమూరు,చందలూరు గ్రామాలలో తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న మిర్చి,మొక్కజొన్న,పొగాకు,శనగ పంట పొలాలను పరిశీలించారు.జిల్లా వ్యవసాయాధికారితో చరవాణిలో మాట్లాడుతూ అద్దంకి నియోజకవర్గంలో మిర్చి,శనగ,మినుము,మొక్కజొన్న తదితర ఉద్యానవన,వాణిజ్య పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని,పంట నష్ట గణన త్వరితగతిన చేపట్టాలని దెబ్బతిన్న ప్రతి ఎకరాకు నష్టపరిహారం అందించాలని,కౌలు రైతుల పేరుమీద ఈక్రాప్ నమోదు చేసి వారికి నష్టపరిహారం అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని సూచించారు.పంట నష్టపోయిన రైతులను గుర్తించడంలో ప్రభుత్వం మోసపూరిత చర్యలకు పాల్పడితే సహించబోనని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.

చేనేత కార్మికులను వెంటనే ఆదుకోవాలి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : తుఫాన్ ప్రభావంతో ఉపాధిని కోల్పోయిన చేనేత కార్మికులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు గొట్టుముక్కల బాలాజీ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గురువారం మండల కేంద్రమైన చెరుకుపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ కారణంగా మూడు రోజుల పాటు కురిసిన ఎడతెరిపి లేని వర్షాలకు రైతాంగం,చేనేత కార్మికులు అతలాకుతలం అయ్యాయన్నారు. వర్షాలకు చేనేత కార్మికుల మగ్గాల గుంటలోకి నీరు రావడంతో మగ్గాలపై ఉన్న నూలు వస్త్రాలు దెబ్బతిన్నాయన్నారు.తుఫాన్ ప్రభావంతో ఉపాధిని కొల్పోయిన చేనేత కార్మికుల కుటుంబాలకు రూ.5 వేలు ఆర్థిక సహాయంతో పాటు బియ్యం,నిత్యావసర వస్తువులను ప్రభుత్వం అందించి ఆదుకోవాలని బాలాజీ కోరారు. అలాగే పంట నష్టాలను త్వరితగతిన అంచానాలు రూపొందించి రైతులకు పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో చేనేత నాయకులు కె.మోహనరావు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

విశాలాంధ్ర - చెరుకుపల్లి : తుఫాను ధాటికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటామని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రామారావు అన్నారు.గురువారం కనగాల,గూడవల్లి, నడింపల్లి ,రాంబట్లపాలెం పొలాలను పరిశీలించి రైతులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులెవరు బాధపడాల్సిన అవసరం లేదని ప్రభుత్వం అన్ని విధాల వారిని ఆదుకుందన్నారు. ఆయన వెంట ఎంపీపీ మట్టి దివాకర రత్నప్రసాద్,జడ్పిటిసి మర్రివాడ వెంకట పావని,ప్రసాద్,తాసిల్దార్ బి.వెంకటేశ్వర్లు, వ్యవసాయాధికారి టి.బాలాజీ,గంగాధర్,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.అలాగే పంట పొలాలను బిజెపి నాయకులు సందర్శించి రైతులకు నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.కిసాన్ మోర్చా నాయకులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని ఈపురుపాలెం గ్రామ నివాసులు అవ్వారు సరస్వతికి రూ.3 లక్షలు,గొర్ల వీరాంజనేయులుకు రూ.1.8 లక్షలు,ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను రాష్ట్ర వైకాపా మహిళా అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ పోతుల సునీత అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి అవసరమైన ప్రతి ఒక్కరికీ సహాయం అందిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పోతుల సురేష్,మల్లెల బుల్లిబాబు,అవ్వారు ఆదినారాయణ మూర్తి,మోహన్‌రావు,పుల్లయ్య,ఇస్సాకు,ఆసియా,గుమ్మడి ప్రకాష్, ప్రసాద్,రఘురామారావు,వెంకట్,గొర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ అధ్యక్షుడు కళ్ళంహరినాథరెడ్డి తెలిపారు. తుఫాను ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అత్యవసర పరిస్థితిగా పరిగణించి పూర్తి స్థాయిలో నష్టా పరిహారం చెల్లించి ఆదుకోవాలన్నారు.మెట్ట భూమి సాగు కొద్ది ప్రాంతాలు మినహా జిల్లా వ్యాప్తంగా చాలా మంది రైతులు ప్రకృతి వైపరీత్యం వలన నష్టాల ఊబిలో కోరుకుపోయారన్నారు. ప్రస్తుతం వరి ధాన్యానికి మంచి ధర ఉన్నప్పటికీ రైతుల వద్ద ధాన్యం నిల్వలేదన్నారు.నిన్నటి వరకు సాగు నీరు లేక కష్టాలు పడిన రైతులు అకాల వర్షాల కారణంగా దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం 2008వ సంవత్సరంలో కృష్ణా డెల్టా ఆధునీకరణకు రూ.4570 కోట్ల ప్రణాళికతో ప్రారంభించిన పనులు ఇంతవరకు పూర్తి కానందున రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు నష్టపరిహారం కోసం ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు అత్యవసరమన్నారు.

పంట నష్టం అంచనాలు ప్రభుత్వానికి పంపించాలి

విశాలాంధ్ర - మార్టూరు : తుఫాన్ కారణంగా నష్టపోయిన పంటలను అంచనాల ద్వారా త్వరగా ప్రభుత్వానికి నివేదిక అందించాలని ఉద్యాన శాఖ కమిషనర్ డాక్టర్ ఎస్.ఎస్ శ్రీధర్ అన్నారు.గురువారం మండలంలోని నాగరాజుపల్లి గ్రామంలోని మిచౌంగ్ తూఫాను వల్ల నష్టం జరిగిన అరటి,మిరప పంటలను పరిశీలించారు.ఉద్యాన అధికారి బి.హనుమంత్ నాయక్,వ్యవసాయ అధికారి వి.కిరణ్ కుమార్,గ్రామ సర్పంచ్ డి.నరేంద్రబాబు రైతు భరోసా సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.